Sri Bobbili Chiranjeevulu, MLA

Will the Minister for Irrigation (Water Resources) be pleased to state:

a) whether it has been brought to the notice of the Government that works of Janjhavathi Project in Parvathipuram Constituency, Vizianagaram District have not been initiated so far?

b) if so, the reasons therefore; and

c) the measures being taken by the Government to take up and complete the said project works speedily?

WATER RESOURCES (Proj.I) DEPARTMENT
ANSWER

a) No sir.

b) Does not arise.

c) The work on earth dam, spillway has been started in those components which do not cause submergence. Closing of river gap works have to be taken up with the Government of Odisha after settling the issues with Government of Odisha.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
SESSION 06

LAQ.NO.1980 (Starred)

Notice given by
Dr.Akula Satya Narayana ,
Sri Penmetsa Vishnu Kumar Raju, MLAs

WILL THE MINISTER FOR RURAL DEVELOPMENT, HOUSING & SANITATION BE PLEASED TO STATE:

QUESTION

a) the details of houses sanctioned under various schemes of the Government together with statistics of the Non compilation due to non payment of bills in the State;

b) whether it has been brought to the notice of the Government that bills were not paid though they are entitled in all respects; and

c) if so, the time by which the bills of the said houses will be paid?

Housing (R&UH) Department

ANSWER

a) Under NTR Housing, 2.00 lakh houses are sanctioned and guidelines are communicated to districts for implementation. Under Pre NTR Housing, a total number of 41,42,741 houses were sanctioned from 2004-05 to 2014-15, of which 36.33 lakh houses are completed and the remaining 4,34,460 houses are at various stages of construction. Below Basement Level:72912, Basement Level:222364, Lintel Level: .32751, Roof Level:106433. 74561 houses are disabled houses. District wise details are shown in the Annexure.

b) Payments are being released to the verified and found eligible 1.15 lakh beneficiaries, whose houses are at Lintel Level & Roof Level.

c) In view of the large number of complaints received, the enquiry of 14.40 lakh houses entrusted to Vigilance Department, on their eligibility and physical progress. The enquiry is in progress. After the enquiry is completed, the payment for the beneficiaries shall be released basing on the enquiry report.

ANNEXURE

DETAILS OF HOUSES SANCTIONED UNDER NTR HOUSING AND PRE NTR HOUSING

Sl. No.	District	NTR Housing	Pre NTR Housing			
		No of houses allotted	No. of houses		In progress houses	
			Sanctioned	Completed	Disabled houses	Active in progress Houses
1	SRIKAKULAM	12500	263582	228267	4024	31291
2	VIZIANAGARAM	10500	314569	274032	5708	34829
3	VISAKHAPATNAM	12500	356401	314580	8603	33218
4	EAST GODAVARI	19750	422546	380212	4266	38068
5	WEST GODAVARI	18000	266250	242721	1093	22436
6	KRISHNA	15500	214302	192705	632	20965
7	GUNTUR	18000	274872	252861	1136	20875
8	PRAKASAM	14250	239616	211242	11770	16604
9	SPSR NELLORE	10500	224425	195990	1930	26505
10	CHITTOOR	15250	389373	342542	3860	42971
11	KADAPA	10500	315340	281764	2692	30884
12	ANANTAPUR	14750	453486	367292	14795	71399
13	KURNOOL	14750	407979	349512	14052	44415
14	SRQ	13250	0	0	0	0
	Total :	**200000**	**4142741**	**3633720**	**74561**	**434460**

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
SESSION : 06

L.A.Q.No.1815 (Starred)

Notice given by
Sri Gollapalli Surya Rao
Dr. Appala Naidu Kondapalli
Sri Thota Trimurthulu
Sri B.K. Partha Sarathi, MsLA

Will the Hon'ble Chief Minister be pleased to state:

QUESTION

a) The details of New Tourism Circuits to be created by the Government in the State;
b) Whether there is any proposal to develop Rajolu Island as a tourist place; and
c) Whether it has been brought to the notice of the Government that Rajolu area in East Godavari District is clothed with innate natural beauties as it is positioned with unique geographic characteristics ; and
d) If so, the measures being taken to develop Rajolu Island a tourist centre?

YOUTH ADVANCEMENT, TOURISM & CULTURE (T) DEPARTMENT

ANSWER

a) The Ministry of Tourism , Government of India sanctioned the following new Tourism Circuits in Andhra Pradesh:
   1. Development of Kakinada - Hope Island-Konaseema as World Class Tourism Circuit in East Godavari District
   2. Development of Coastal Tourism Circuit in SPS Nellore District
   3. Development of Amaravati as Pilgrimage and Heritage destination under PRASAD and HRIDAY
b) Rajolu area is a part of Konaseema which is being developed as a major tourist destination.
c) Yes, Sir.
d) The Govt. of Andhra Pradesh proposes to develop Rajolu area which is a part of Konaseema as tourist destination. APTDC has taken up the following developmental activities in Rajolu area.
   1. Development of Coconut Country Resort at Dindi as a major tourist destination.
   2. Construction of Budget Hotel at Antarvedi with a Project Cost of Rs. 3.2 Crores
   3. Construction of tourist amenities complex at Adurru with a project cost of Rs. 1.22 Crores.

   In addition, private players like Sterling Resorts and Trivik Hotels have taken up/ taking up Resorts/ Hotels to promote tourism in the area.

8

A.P.LEGISLATIVE ASSEMBLY
SESSION : 06

LAQ No:1759(Starred)

Notice given by:

Sri Ravu Venkata Sujay Krishna Ranga Rao, M.L.A.
Sri Anil Kumar Poluboina, M.L.A.
Sri Bhuma Nagi Reddy, M.L.A.
Sri Rajanna Dora Peedika, M.L.A.
Sri Gopireddy Srinivasa Reddy, M.L.A.

Will the Chief Minister be pleased to State:

a. Whether it is a fact that the Government issued orders in 2014, enhancing age limit from 34 to 40 years as eligibility to secure jobs;

b. If so, measures taken by the Government on recruitment;

c. Whether the Government has taken up any recruitment till now from June,2014; and

d. If not, whether it is also a fact that unemployment is likely to be increased due to non taking up of recruitment process even though age limit for jobs is increased?

GENERAL ADMINISTRATION (SERVICES-A) DEPARTMENT
ANSWER

a. Yes, Sir.

b. The Government is taking steps to recruit in key areas like Education, Police and Health etc. Nearly 9,500 youth will be recruited in the foreseeable future.

c. Not yet, Sir. The division of Government employees has not been completed. The Government will assess the requirement of staff in various Departments and take a comprehensive view on recruitment, once the division of the employees fully completed.

d. No, Sir. The employment opportunities created in the Government is only a miniscule portion of the total employment opportunities created in the overall economy. The Government is determined to create massive job opportunities by accelerating economic growth and skill development of the youth. Only rapid economic growth can create job opportunities to the youth.

9

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
SESSION:6

STARRED QUESTION No.1879

Given notice by :
Sri Modugula Venu Gopala Reddy, MLA,

Will the Minister for Home be pleased to state:

a. Whether the fire protection capacity in the state is on par with National Standards;

b. If so, the details thereof;

c. Whether the State Government has drawn up a plan in implementing schemes, for modernization of Fire Services;

d. Whether the State Government has also received project reports from various district authorities for modernization of fire services in the State;

e. If so, the details thereof and the follow-up action taken thereon; and

f. The total funds earmarked for modernization of fire services during each of the last three years and the Current year;

HOME (PRISONS&FIRE SERVICES) DEPARTMENT

A N S W E RS:

(a) No, Sir.
(b) Does not arise.
(c) No, Sir
(d) No, Sir.
(e) Does not arise.
(f) Funds made available during last three years are: -

Sl. No.	Year	Amount Rs. In Crores	Remarks
1	2011-2012	4.35	United Andhra Pradesh
2	2012-2013	4.25	
3	2013-2014	4.25	
4	2014-2015	2.08	Residuary Andhra Pradesh
5	2015-2016	2.00	Under the scheme on Modernization of Fire and Emergency Services in the Country for the procurement of equipments for State Fire Services for 36 States/UTs @ 02.00 Crores in the year 2014-2015 and the same funds not utilized during that year. The same funds released in the year 2015-2016 (Tender is finalization for procurement of Two Mini Rescue Tenders).

10.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
SESSION.NO.06

L.A.Q.No.2018 (starred)

Given notice by
Sri.Chevireddy Bhaskar Reddy, MLA

Will the Minister for Panchayat Raj & Rural Water Supply be pleased to state:

QUESTION:-

a) Whether it is a fact that large scale Corruption has taken place in transportation of drinking water during 2014-15 in Chittoor District;
b) Whether it is also a fact that huge amounts are being utilized for transportation of drinking water in Chittoor District; and
c) The Panchayat-wise, Mandal-wise particulars of amount utilized for transportation of drinking water in all habitations in Chittoor District?

PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (RWS-I) DEPARTMENT

ANSWER

a) No Sir.
b) Amounts were utilized for providing transportation of water through tankers as per the need to mitigate drinking water problem, which arose as a result of deficit rainfall and depletion of Ground water table.
c) Mandal - wise abstract of amounts utilized during 2014-15 for transportation of drinking water is enclosed.

All the papers included in the Agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

1. "A copy of the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Ordinance, 2015 (A.P. Ordinance No.3 of 2015), as required under clause 2(a) of Article 213 of the Constitution of India."
2. "A Copy in each of the 35th and 36th Annual Reports of the Andhra Pradesh Tourism Development Corporation Limited for the Years, 2010-2011and 2011-2012 respectively, as required under Section 619-A(3) of the Companies Act, 1956."
3. "A copy of the 39th Annual Report of the Andhra Pradesh Forest Development Corporation Limited for the year, 2013-14, as required under Section 619-A of the Companies Act, 1956."
4. "A copy of the 40th Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the Year, 2013-14 (01.04.2013 to 01.06.2014), as required under Section 619-A of the Companies Act, 1956".
5. "A copy in each of the 18th, 19th, 20th and 21st Annual Reports of the Andhra Pradesh Urban finance and Infrastructure Development Corporation Limited for the Years, 2010-2011, 2011-2012, 2012-2013 and 2013-2014 respectively, as required under Sections 394 and 395 of the companies Act, 2013."

(వెల్ మరియు పోడియం వద్దకు వచ్చి ప్రతిపక్ష పార్టీ సభ్యులు ముందుగా తమ నాయకుడు 5నిమిషాలు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు.)

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు "చర్చకు భయపడుతున్న ప్రభుత్వం డౌన్ డౌన్" అని నినాదాలు చేయసాగారు.)

ఎస్... ఏమి మాట్లాడతారు చెప్పండి? మీరు క్వశ్చన్ అవర్ జరగనివ్వలేదు. జీరో అవర్ జరగనివ్వలేదు. నన్ను ఏమి చేయమంటారు?

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు " *** సీఎం డౌన్ డౌన్", "బాబు రాజ్యంలో మహిళలు బలి", "బాబు రాజ్యంలో పేదలు బలి", అన్న ప్లకార్డులతో నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

Kindly listen. దయచేసి కూర్చోండి.. ఒక మాట వినండి. మీలో చాలా మంది సీనియర్ సభ్యులు కూడా ఉన్నారు. ఒకసారి వాయిదా తీర్మానం తిరస్కరించిన తరువాత దాని మీద మాట్లాడటం ఎక్కడైనా ఉందా?

(నినాదాలు కొనసాగింపు)

ప్లీజ్ మీరు దయచేసి వినండి. ముందు నా మాట వినండి తర్వాత మీరు మాట్లాడుదురుగానీ, మీరే వాయిదా తీర్మానం ఇచ్చారు. అదే సబ్జెక్టు మీద 344 నిబంధన ప్రకారం నోటీసు ఇచ్చారు.

(పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు "*** సీఎం రావాలి", "*** కాల్ మనీ సీఎం డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేయసాగారు.)

నిబంధన 344 ప్రకారం మీరు ఇచ్చిన నోటీసును అనుమతి ఇస్తామని, దానిపై స్టేట్‌మెంట్ ఇస్తామని అన్నారు. 344 నిబంధన ప్రకారం నోటీసు ఎప్పుడు ఇచ్చినా కూడా అదే రోజు సభలో చర్చకు రాదు. 344 నిబంధన ప్రకారం నోటీసు ఇచ్చిన తరువాత, వాయిదా తీర్మానం తిరస్కరించిన తరువాత దాని మీద మాట్లాడడం ఎంతవరకు సమంజసమో మీరే చెప్పండి..

(పోడియంలో నున్న ప్రతిపక్ష సభ్యులు ముఖ్యమైన అంశం సార్ అని అన్నారు.)

ముఖ్యమైన అంశం కాబట్టి మీరు 344 నిబంధన ప్రకారం నోటీసు ఇచ్చారు. రేపు చర్చకు తీసుకుంటామని చెప్పారు.

*** Expunged as ordered by the Chair

(పోడియంలోనున్న ప్రతిపక్షసభ్యులు ఒక ఫొటోను సభకు చూపిస్తూ " *** హీరోతో చంద్రబాబునాయుడు" అని నినాదాలు చేయసాగారు).

ఎందుకు ఇచ్చారో చెప్పండి. 344 is allowed. రేపు చర్చకు వస్తుంది కదా! మీరు ఇచ్చిన దాని మీద నిలబడకపోతే 344 ఎందుకు ఇచ్చినట్టు.. కూర్చోండి. దయచేసి కూర్చోండి.

(వెల్, పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "చర్చ జరగాలని" నినాదాలు చేయసాగారు.)

మీ పరిధి మీరు తెలుసుకోవాలి. Don't be unruly in the House. ఇది చాలా దురదృష్టం. మీ సభ్యులు కెమెరా ముందుకు వచ్చి నిల్చొని... హౌస్‌లో ఇలా చేయడం మంచిది కాదు. ఎంతవరకు మీ పరిధి అనేది మీరు తెలుసుకోవాలి. ప్లీజ్... జగన్మోహనరెడ్డి గారూ.

(ఆ మాట వినగానే పోడియం వద్దనున్న వైఎస్సార్సీపీ సభ్యులందరూ తమ స్థానాలకు వెళ్లిపోయారు. జగన్మోహనరెడ్డి గారికి మైకు కనెక్టు చేయబడింది.)

10.40 a.m.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, నిజంగా పైనున్న అంబేడ్కర్ గారి ఆత్మ క్షోభిస్తుంది. మీ రాజకీయ అవసరాల కోసం, సభలో చర్చను, టాపిక్‌ను డైవర్ట్ చేయడం కోసం చివరికి అంబేడ్కర్ గారిని కూడా మీరు ఉపయోగించుకుంటుంటే నిజంగా ఆయన ఆత్మ క్షోభిస్తుంది. అధ్యక్షా, ఒకసారి ఈ ఫోటో చూడండి... (అంటూ సభాపతి వైపు చూపించారు.)

సాక్షాత్తూ ఒక ఎమ్మెల్యే నిందితునితోపాటు విదేశాలకు వెళ్లారు. విదేశాలకు వెళ్లి ఎమ్మెల్యే తిరిగొస్తారు కాని నిందితుడు తిరిగిరాడు. అక్కడే ఉండిపోతాడు. కాని పోలీసులు మాత్రం ఎమ్మెల్యేను కనీసం విచారణ కూడా చేయరు. ఇంత దారుణం జరుగుతోంది.(మైకు నిలిపివేయబడింది.)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ వినండి.... నేను డిస్ అలౌ చేసిన అడ్జర్న్ మెంట్ మోషన్ మీద మీరు మాట్లాడుతున్నారు. మీ సభ్యులు బిఏసీలో అంబేడ్కర్ గారి జయంతిపై ప్రత్యేకంగా చర్చ జరగాలన్నారు. ముందుగా గవర్నమెంటు వారు ప్రపోజ్ చేశారు. మీ సభ్యులు కూడా దానిపై మాట్లాడతామని చెప్పారు. ఒప్పుకున్నారు. కాని అంబేడ్కర్ గారిపై మాట్లాడే పరిస్థితి ఇప్పుడు కనపడడం లేదు. ఎందుకంటే మీరు డిస్ అలౌ చేసిన సబ్జెక్ట్ మీద

పట్టుపడుతున్నారు. కాల్‌మనీ సబ్జెక్ట్ మీద, సెక్స్ రాకెట్ సబ్జెక్ట్ మీద గవర్నమెంటు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు.(ఆ సందర్భంగా వైఎస్సార్సీపీ సభ్యులు పోడియం వద్దకొచ్చి కాల్‌మనీ అంశంపై, సెక్స్ రాకెట్ అంశంపై చర్చ జరగాలంటూ పదే పదే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.) మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫేర్స్.....

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, అంబేడ్కర్ గారి మీద డిస్కషన్ పెట్టమని మేమడిగితే మీరు ఒప్పుకున్నారు. కాని, వాళ్లు డిమాండ్ చేస్తున్న అంశాలపై చర్చను అడ్డుకోవటానికి మేం ఈ చర్చను తీసుకొస్తున్నామని గౌ.ప్రతిపక్షనాయకులు అంటున్నారు. ఆయనకు చరిత్ర తెలియదు, రాజ్యాంగం తెలియదు, చట్టాలు తెలియవు. అసెంబ్లీ సమావేశాల సంప్రదాయాలు తెలియవు. ఆయనకు తెలిసింది ఒక్కటే ఒక్కటి. సభా సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఈ శాసనసభ చర్చలను అడ్డుకోవడమనే సూత్రం తప్ప మరొక సూత్రం తెలియదు. అంబేడ్కర్ గారి 125వ జయంతి సందర్భంగా ఆయన పార్లమెంటులో డ్రాఫ్ట్ రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని, ఆయన రాసిన రాజ్యాంగ సూత్రాల మీద పార్లమెంటులో రెండు రోజుల పాటు ఎలాబరేట్‌గా డిస్కషన్ జరిగింది. పేద ప్రజల అభివృద్ధి గురించి, దేశాభివృద్ధి గురించి ఆయన రాజ్యాంగంలో చాలా స్పష్టంగా పొందుపరచిన అంశాల మీద పార్లమెంటులో చర్చించిన సందర్భంలో ఈ దేశం ఆయనకు రుణపడి ఉందనే రీతిలో చర్చ సాగింది. పార్లమెంటులో రెండు రోజుల పాటు జరిగిన ఆ చర్చ, తరువాత మన శాసన సభ సమావేశాలు ఈ రోజున ప్రారంభమవుతున్నాయి కాబట్టి మొదటి రోజున మన శాసన సభలో కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించే విధంగా రాజ్యాంగంలో పొందు పరచబడిన అంశాల మీద చర్చ జరగాలని ప్రభుత్వం ప్రతిపాదించింది అని చెబుతున్నా వినడం లేదంటే ఈయనకు చరిత్ర తెలియదు. పార్లమెంటులో ఏం జరిగిందో తెలియదు. ఇక్కడుండే టటువంటి మిగతా విషయాలూ తెలియవు. తెలియకుండా మాట్లాడేటటువంటి సంస్కృతి ఉన్న ప్రతిపక్షనాయకుడు ఇక్కడుండటం చాలా దురదృష్టం. ఎమ్మెల్యే నిందితుడంటున్నారు. సాక్షాత్తూ ప్రతిపక్షనాయకుడే నిందితుడిగా ఇక్కడున్నారు. 11 ఛార్జ్ షీట్లు వేయబడివున్న ప్రతిపక్షనాయకుడు ఇక్కడుండడం ఇంతకంటే దురదృష్టకరం మనకు ఏదీ ఉండదు.(పోడియం వద్దనున్న వైఎస్సార్సీపీ సభ్యులు *** సీఎమ్ డౌన్ డౌన్... *** సీఎమ్ డౌన్ డౌన్ అంటూ గట్టిగా నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్ః గొల్లపల్లి సూర్యా రావు గారూ.....

*** Expunged as ordered by the Chair

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు)ః అధ్యక్షా, ఈనాటి నుండి మొదలవుతున్న ఈ శాసనసభ శీతాకాల సమావేశాల ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించబడతాయని, ఈ సభ తమకు మంచి భవిష్యత్ కార్యాచరణ ఇస్తుందనే ఆలోచనతో ఈ రాష్ట్ర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురు చూస్తున్న ఈ తరుణంలో రాష్ట్ర ప్రజల ఆలోచనలను ఈ ప్రతిపక్షనాయకుడు భంగం చేస్తున్నాడు.

అధ్యక్షా, నేను బిఏసిలో మెంబర్ని కాదు, కాని మీరు బిఏసీలో తీసుకున్న నిర్ణయమని పదే పదే చెబుతున్నారు. సభ సజావుగా సాగడానికి సహకరిస్తానని అక్కడ చెప్పి వచ్చాడు ఈ ప్రతిపక్షనాయకుడు. తీరా ఇక్కడకొచ్చిన తరువాత అడ్డుకోవడమే తన లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు. మా పెద్దలు, ఆర్థిక శాఖామాత్యులు చెప్పినట్లు ఆయనకు చట్టం గురించి, శాసనాల గురించి, సంప్రదాయాలు గురించి తెలియవు. ఏవీ తెలుసుకోవాలన్న ప్రయత్నం కూడా లేదు. అధికారముంటే దోచుకోవడం, లేదా దాచుకోవడం, లేదా జైలు కెళ్లడమే తెలుసు.

అధ్యక్షా, నేను మీ ద్వారా మనవి చేసేదేమంటే కాల్మనీ గురించి మాట్లాడడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పింది. మీరు రిజెక్ట్ చేసిన అంశం గురించి పదే పదే పట్టుపట్టి విలువైన శాసన సభా సమయాన్ని వృథా చేయడం మంచిది కాదు.

అధ్యక్షా , ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 44 మంది వైఎస్సార్సీపీ సభ్యులు ఈ కాల్ మనీ వ్యవహారంలో దోషులుగా, దొంగలుగా ప్రభుత్వంచే నిర్ధారించడం జరిగిందన్న విషయాన్ని మీ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. 44 మంది దొంగల ద్వారా మహిళలపై అకృత్యాలు, ఘోరాలూ చేస్తున్న పరిస్థితి ఉంది.(మైకు ఆగిపోయింది.)

(పోడియం వద్దనున్న వైఎస్సార్సీపీ సభ్యులు *** సిఎమ్ డౌన్ డౌన్.... ముఖ్యమంత్రి డౌన్ డౌన్..... అంటూ నినాదాలు చేయసాగారు.)

శ్రీ కాలవ శ్రీనివాసులుః సార్, వీళ్లు ఉదయం జరిగిన బిఎసి సమావేశంలో ఈ సమావేశాల మొదటి రోజున అంబేడ్కర్ గారి మీద చర్చకు అంగీకరించి దానికి విరుద్ధంగా ఇప్పుడు కాల్మనీ వ్యవహారం మీద చర్చ జరగాలంటూ కావాలని రాద్ధాంతం చేస్తున్న విధానం చూస్తున్నాము. తుని ఎమ్మెల్యే గారు ఏకంగా కెమెరాల దగ్గరకొచ్చి మొత్తం ప్రొసీడింగ్స్‌ను

*** Expunged as ordered by the Chair

అడ్డుకుంటున్నారు. సదరు శాసన సభ్యుని మీద మీరు దయచేసి తక్షణం చర్యలు తీసుకోకపోతే ఈ సభకు గౌరవముండదు. సభా సంప్రదాయాలు కొనసాగించడానికి అవకాశ ముండదు. దయచేసి సదరు తుని శాసన సభ్యుని మీద మీరు కఠినచర్యలు తీసుకోవాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. కాల్‌మనీ అంశం మీద చర్చకు ప్రభుత్వం వెనకడుగు వేయడం లేదు. స్వయంగా ముఖ్యమంత్రి గారు రేపు సభలో ప్రకటన చేస్తామని, రేపు సభలో చర్చిద్దా మని చెప్పిన తరువాత కూడా వీళ్లు కావాలని రాద్ధాంతం చేస్తున్నారు. చేసే విధానం కూడా పూర్తిగా అప్రజాస్వామికంగా ఉంది. దయచేసి సదరు శాసన సభ్యుని మీద తమరు చర్యలు తీసుకోవాలని మేమువిజ్ఞప్తి చేస్తున్నాం.

(పోడియం వద్దనున్న వైఎస్సార్సీపీ సభ్యులు కాల్‌మనీపై వెంటనే చర్చ జరపాలని, *** సిఎమ్ డౌన్ డౌన్..... అని, *** సిఎమ్ డౌన్ డౌన్..... అని కొన్ని ఫోటోలు చూపిస్తూ పదే పదే నినా దాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్..... అందరూ దయచేసి కూర్చోండి..... ప్లీజ్.... శాసన సభ సిబ్బంది తమ పని చేసుకోవడానికి అడ్డమవుతున్నారు. దయచేసి వెళ్లి కూర్చోండి.

10.50am

దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

దయచేసి కూర్చోండి.

(" *** సి.ఎం. డౌన్ డౌన్" అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాలు చేస్తూ అంతరాయం కలిగించసాగారు.)

దయచేసి కూర్చోండి. మీకు అవకాశం వస్తుంది. అపుడు మీ ఇష్టం వచ్చింది మాట్లాడవచ్చు. మీ సమయం కోసం వేచి ఉండండి. తప్పకుండా మీకు సమయం వస్తుంది. అపుడు మీ వెర్షన్ మీరు చెప్పవచ్చు. కాబట్టి టైం కోసం వెయిట్ చేయండి. కానీ మీరు చెప్పినట్లు సభ నడవదు. సభ నడవడానికి విధానాలు, పద్ధతులున్నాయి. మీరు చెప్పిందే వినాలనడం కరెక్ట్ కాదు. ప్రభుత్వం కూడా చర్చించడానికి సిద్ధంగా ఉంది కాబట్టి దయచేసి మీరు కూర్చోండి.

*** Expunged as ordered by the Chair

(“*** సి.ఎం. డౌన్ డౌన్” అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాలు చేస్తూ అంతరాయం కలిగించసాగారు.)

(“ *** సి.ఎం. డౌన్ డౌన్”, ” *** సి.ఎం. డౌన్ డౌన్” అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాలు చేస్తూ అంతరాయం కలిగించసాగారు.)

(అంతరాయం)

(తుని శాసనసభ్యులను ఉద్దేశించి) మిస్టర్ డి.రాజా, మీ ప్రవర్తన సరిగాలేదు. I am cautioning you. మీకు హెచ్చరిక ఇది. అసెంబ్లీలో కెమెరాలకు అడ్డం నిలుచుని, ప్లకార్డులు అడ్డం పెట్టడం మంచిది కాదు. దయచేసి గమనించండి. ఇది మీకు హెచ్చరిక.

జగన్మోహన్‌రెడ్డిగారూ, మీ సభ్యుల ప్రవర్తన సరిగాలేదు. సరిగా ఉండాలని మీరు చెప్పండి. నిరసన చెప్పడంలో తప్పులేదు, ఆందోళనలు చేస్తే తప్పులేదు. నిబంధనలకు వ్యతిరేకంగా కెమెరాలకు అడ్డంగా ఉండడం, దురదృష్టకర వ్యాఖ్యలు చేయడం మంచిది కాదు. I warned that MLA. It is also a warning for you. రెక్టిఫై చేసుకోండి. Now, please go back to your seats.

(Interruptions)

Please go back to your seats.

(Interruptions from Sri Jyothula Nehru, YSRCP)

సభ నిర్వహణకు నిబంధనలు, సంప్రదాయాలున్నాయి. నేను మిమ్మల్ని నా ఛాంబర్‌కు పిలిస్తే మీరు రానన్నారు. అది మీ ఇష్టం. మీరేమి చేసినా ఫర్వాలేదు. కానీ సభా నిర్వహణకు కొన్ని నిబంధనలు, పద్ధతులున్నాయి.

(” *** హీరోతో సీ.ఎం. చెట్టపట్టాల్” అని రాసి ఉన్న ప్లకార్డును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్రదర్శించసాగారు.)

(శ్రీ జ్యోతుల నెహ్రూ నుంచి అంతరాయం)

*** Expunged as ordered by the Chair

నెహ్రూ గారూ, మీరు అరవాల్సిన పనిలేదు. దయచేసి కూర్చొని మాట్లాడండి.

(శ్రీ జ్యోతుల నెహ్రూ నుంచి అంతరాయం)

Definitely it is a warning. ఎందుకంటే, సభలో మీకెంత హక్కు ఉందో, సభలోని **175** మంది శాసనసభ్యులకు అంతే హక్కు ఉంది. వారందరినీ కాదని మీరొక్కరే అసెంబ్లీని ఆపుతామనడం కరెక్ట్ కాదు. వారు సభ నడపమని అప్పీల్ చేస్తున్నారు.

(శ్రీ జ్యోతుల నెహ్రూ నుంచి అంతరాయం)

Please go back to your seats.

(Interruptions)

The House stands adjourned for 10 minutes.

(The House then adjourned at 10.55 a.m.)

12.10 & 12.20pm

(విరామానంతరం సభ మ.12.12 గం.లకు మరల ప్రారంభమైంది.గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్: రాజ్యాంగ రచయిత డా.భీమ్‌రావ్ అంబేడ్కర్ గారి 125వ జయంతి సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రకటన.

(ఈ సందర్భంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు – అంతరాయం)

మీరు అడుగుతున్న అంశాన్ని రేపు తీసుకుందాం. బిఎసిలో కాల్‌మనీ గురించి రేపు మాట్లాడదామన్నారు. ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉందని వాళ్లు చెప్పారు.

(వైసీపీ సభ్యులచే అంతరాయం)

SRI NARA CHANDRABABU NAIDU: I am appealing all the Members, బిఏసిలో వాళ్ల పార్టీ నాయకులు ఇద్దరూ ఒప్పుకున్నారు. మనం ఒక్కళ్లమే కాదు, భారతదేశం మొత్తం స్ఫూర్తిదాయకంగా తీసుకునే నాయకులు అంబేడ్కర్ గారు. ఇటీవల పార్లమెంటులో అంబేడ్కర్ గారి 125వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పెద్దయెత్తున కార్యక్రమాలు చేపట్టారు. మూడు రోజులు చర్చ జరిగింది. అన్ని రాజకీయ పార్టీలు, భారతదేశ ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి ఈ సంవత్సరం మొత్తం అంబేడ్కర్ గారి జయంతి ఉత్సవాలను జరపాలని, రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పెద్దయెత్తున కార్యక్రమాలను చేపట్టారు. నేను ఈ సందర్భంగా ప్రతిపక్షాన్ని కోరుతున్నాను. మీరు అడుగుతున్న అంశం కాల్‌మనీ పైన ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉంది. ఎవరు తప్పు చేసినా, చట్టాన్ని ఉల్లంఘించినా తప్పించుకోలేరు. ఆ విషయం గుర్తు పెట్టుకోవలసిన అవసరముంది. అందుకే నేను అప్పీల్ చేస్తున్నాను. రేపు ఉదయం నేను ఆ అంశం మీద స్టేట్‌మెంటు ఇస్తున్నాను. తరువాత వాళ్లను చర్చించమనండి. వాళ్ల దగ్గర సాక్ష్యాధారాలు ఉంటే ఇవ్వమని చెప్పండి. ఆ సాక్ష్యాధారాలను బేస్ చేసుకుని దోషులు ఎవరైనా సరే, ఏ పార్టీ వాళ్లైనా సరే, కడకు ఎంత ఇన్‌ఫ్లూయన్స్ ఉన్నా సరే వాళ్లను కఠినంగా శిక్షించే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందని మరొక్కసారి హామీ ఇస్తున్నాను.

(" *** సిఎమ్ చంద్రబాబు అని పోడియం వద్ద వైసీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

ప్రతిపక్ష సభ్యులు హుందాగా ప్రవర్తించాల్సిన అవసరముంది. అంబేడ్కర్ గారి 125వ జయంతిని పురస్కరించుకుని మనం చర్చ చేయాల్సిన అవసరముంది. ఇలాంటి ఒక ఉదాత్తమైన స్ఫూర్తిదాయకమైన కార్యక్రమానికి అడ్డుపడటం ఏ మాత్రం సమంజసం కాదు. ఆ విషయం నేను మరీ మరీ విజ్ఞప్తి చేస్తున్నాను. నేను ఈ సమయంలో ఒక మంచి కార్యక్రమాన్ని చెడు సంప్రదాయంతో ముడి పెట్టదలచలేదు. ఎందుకంటే నేను ఈరోజు మాట్లాడవచ్చు. కానీ మంచిది కాదు. ఈరోజు వాళ్ల ప్రవర్తన చూస్తుంటే నాగరిక ప్రపంచం సిగ్గుతో తలవంచుకునే విధంగా ఆ పార్టీ ప్రవర్తిస్తోంది. ఆ విషయం గుర్తు పెట్టుకోవలసిన అవసరముంది. అధ్యక్షా, మీరు సభను ఆర్డర్‌లో పెట్టండి. మీరు బిఏసిలో ఒప్పుకున్నారు. దాని ప్రకారం సభలో చర్చ జరిగితే ప్రజలు హర్షిస్తారు. ప్రజలకు కూడా స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. అందుకు పూర్తిగా సహకరించమని కోరుతున్నాను. సభ ఆర్డర్‌లో ఉంటే నేను చర్చ ప్రారంభిస్తానని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

*** Expunged as ordered by the Chair

(వైసీపీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః విష్ణుకుమార్ రాజు గారూ.....

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా,

(వైసీపీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం–నినాదాల కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. జగన్మోహన్ రెడ్డి గారూ, మీ సభ్యులను కూర్చోమని చెప్పండి. రేపు ఫస్ట్ అవర్‌లో చర్చకు తీసుకుందామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. మీకు ఇంక సమస్యేముంది? దయచేసి కూర్చోండి.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి(పోడియం నుంచి)ః సార్, 5 నిమిషాలు జగన్మోహన్ రెడ్డి గారికి మైకు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడా?

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి(పోడియం నుంచి)ః సార్, అధికార పార్టీ వైపు నుంచి ఉదయం నుంచి అనేక మంది మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్ః ఆ సభ్యులంతా మీకు అప్పీల్ చేస్తున్నారు. శ్రీధర్ రెడ్డి గారూ, ఎప్పుడైనా సభలో వాయిదా తీర్మానం తిరస్కరించిన తరువాత చర్చ జరిగిన సందర్భాలు ఎక్కడైనా ఉన్నాయా? మీరు నిబంధనలు పాటించాలి. వాయిదా తీర్మానాలు తిరస్కరించిన తరువాత దానిమీద చర్చ చేస్తామంటే ఎలా? దయచేసి మీరు కూర్చోండి. మీరు అడిగిన కాల్‌మనీ సబ్జెక్టు పైన వివరంగా మాట్లాడవచ్చు. రేపు ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంటు ఇస్తామంటున్నారు. ముందు స్టేట్‌మెంటు ఇవ్వనీయండి. తరువాత మీ సమయం మీరు తీసుకుందురు. సభను స్తాల్ చేస్తే మీకే నష్టం. దయచేసి కూర్చోండి.

(" *** సిఎమ్ చంద్రబాబు"," *** సిఎమ్ చంద్రబాబు" , " *** సిఎమ్ చంద్రబాబు" అని పోడియం వద్ద వైసీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

*** Expunged as ordered by the Chair

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, ఉదయం మనం బిఎసిలో చర్చించుకున్నాం. బిఎసిలో క్లియర్‌గా తమరు చెప్పడం జరిగింది. ఈ అంశం పైన రేపు స్టేట్ మెంటు ఇస్తారని తమరు ఆ సమావేశంలో చెప్పడం జరిగింది. బిఎసిలో అందరూ ఒప్పుకోవడం జరిగింది. వారికి కమ్యూనికేషన్ గ్యాప్ ఉందేమో తెలియదు గానీ జగన్మోహన్ రెడ్డి గారికి మీద్వారా నేను విన్నవించుకుంటున్నాను. అనవసరంగా రెండున్నర గంటల సభా సమయం వృథా అయింది. మంచి మంచి ప్రశ్నలు ఉన్నాయి. క్వశ్చన్ అవర్ అంతా పోయింది. దయచేసి వారి సభ్యులను సీట్లలో కూర్చోమని చెప్పవలసిందిగా జగన్మోహన్ రెడ్డి గారిని నేను కోరుతున్నాను. కనీసం మన రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ గారి 125వ జయంతి సందర్భంగా మనకు చర్చించడానికి ఈ అవకాశం వచ్చింది. వాళ్లు కెమెరాకు అడ్డుగా ఉండి తప్పుకోమన్నా తప్పుకోవడం లేదు. చర్చ రేపు సాగిస్తామని చెప్పిన తరువాత కూడా ఇంతగా అనవసర రాద్ధాంతం చేయాల్సిన అవసరం లేదు. కాల్‌మనీ అంశం అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయం. నేను దానిని కాదనడం లేదు. అయితే దానిమీద చర్చను ఒక్కరోజు వాయిదా వేసినంత మాత్రాన ఏమీ అయిపోదు. కాల్‌మనీ అంశాన్ని రేపు చర్చిస్తామని ప్రభుత్వం చెప్పింది.

(వైసీపీ సభ్యుల నినాదాల కొనసాగింపు – అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ, మీ సభ్యుడికి నేను సున్నితంగా వార్నింగ్ ఇవ్వడం కూడా జరిగింది. సభ యొక్క ప్రాపర్టీస్ పైన ఎంక్రోచ్ కావద్దని చెప్పాను. రెండవది మీరు చెప్పిన ప్రతీ అంశం ఎజెండాలో తీసుకుని చర్చ చేయవచ్చు, మీ అభిప్రాయాలను చెప్పవచ్చు, నిరసన చెప్పొచ్చు, విమర్శ చేయవచ్చు. కానీ మీరు బిఎసిలో రేపు మాట్లాడటానికి ఒప్పుకుని ఈరోజు సభను నడవనీయకుండా ప్రతిష్టంభన చేస్తే అది మీకే నష్టం. దయచేసి వినండి. అన్ని అంశాలు చర్చకు వస్తాయి.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి(పోడియం నుంచి)ః సార్, బిఎసిలో ఒప్పుకోలేదు.

మిస్టర్ స్పీకర్ః బిఎసిలో మీరు లేరు. మీరు వకాల్తా పుచ్చుకుని మాట్లాడితే నేనేమి చెప్పేది? బిఎసిలో ఒప్పుకోకుండానే ఒప్పుకున్నారని చెప్పాల్సిన అవసరం నాకేముంది? బిఎసి అనేది రహస్య సమావేశం కాదు. అన్ని పార్టీల సభ్యులు అందులో ఉన్నారు. మీరు ఒప్పుకుంటేనే.....

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి(పోడియం నుంచి)ః బిఎసిలో.....

మిస్టర్ స్పీకర్ః మీరు ఒప్పుకుని ఉల్లంఘిస్తే దానికి నేనేమీ చేయలేను. నేను చెప్పేది ఒక్కటే. మీరు మెన్షన్ చేసిన సబ్జెక్టులన్నీ ఏదో ఒక రూపంలో చర్చకు వస్తాయి. మీ అభిప్రాయం చెప్పవచ్చు. విమర్శలు చేయవచ్చు. దయచేసి కూర్చోండి. జగన్మోహన్ రెడ్డి గారికి అప్పీల్ చేస్తున్నాను. సభా సమయాన్ని వృథా చేయవద్దు. ఇంపార్టెంట్ సబ్జెక్టు ఉంది. రామకృష్ణుడు గారూ....

("బాబు హయాంలో మహిళలు బలి" అని వైసీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, బీజెపి నాయకులు శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు గారు బిఏసిలో చెప్పిన విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పారు. కాకపోతే ప్రతిపక్ష నాయకులకి కమ్యూనికేషన్ ప్రాబ్లమ్ ఉందన్నట్లుగా చెప్పారు. ప్రతిపక్ష నాయకులకి కమ్యూనికేషన్ ప్రాబ్లం కాదు, ఆయనకి అండర్‌స్టాండింగ్ ప్రాబ్లమ్ చాలా ఎక్కువగా ఉంది. సంప్రదాయాలు అర్థం కావు. ముఖ్యమంత్రి గారిని చర్చ ప్రారంభించమని మీరు చెప్పినప్పుడు ముఖ్యమంత్రి గారు అంబేడ్కర్ అనగానే, ప్రతిపక్ష నాయకులు వారి సభ్యులను లేవండి, లేవండి అంటున్నారు. అంటే ఈ సభలో అంబేడ్కర్ పేరు కూడా ప్రస్తావించడానికి ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఒప్పుకోవడం లేదు. ఆయనకి కావలసింది ఒక్కటే. ఆయన పట్టుబట్టిన అంశాన్నే పట్టుకుంటున్నారు తప్ప మిగతా కార్యక్రమాలు జరగనీయడం లేదు. అంబేడ్కర్ అనే ఒక మహనీయుడు రాసిన రాజ్యాంగాన్ని గురించి పార్లమెంటులో చర్చించారు. ఇక్కడ కూడా చర్చించాలనుకుంటుంటే ముఖ్యమంత్రి గారు అంబేడ్కర్ గారి పేరు ఎత్తగానే, జగన్మోహన్ రెడ్డి గారు వారి సభ్యులందరినీ వెల్‌లోకి వెళ్లండి అనే సూచనలివ్వడం చాలా దౌర్భాగ్య స్థితి.

(అంతరాయం)

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి(పోడియం వద్ద)ః అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్ః రామకృష్ణుడు గారూ....

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, శాసన సభ రూల్స్ ప్రకారం ఎవరైనా ఈ సభలోని వస్తువులను పగులగొట్టినా, లేకపోతే మీ ప్రొసీడింగ్స్‌కు అడ్డుపడ్డా వాళ్ల మీద వేటు వేయడానికి అవకాశం ఉంది. వాళ్లు ఎథికల్ రూల్స్ చదువుకుని రావాలి. వాళ్లు రూల్స్ చదవకుండా కెమెరాలకు అడ్డుపడటం, స్పీకర్ గారి మైకు పీకడమనేది కరెక్ట్ కాదు. ఆ బెంచెస్‌లో ఉన్న ఏ

వస్తువుని పగులగొట్టినా వారి నుంచి రికవరీ చేసే అధికారం స్పీకర్ గారికి రూల్స్ ప్రకారం ఉంది. అందుచేత ఎవరైతే కెమెరాలకు అడ్డుపడుతున్నారో వాళ్ల మీద చర్యలు తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్: సభలో ప్రతీ ఒక్కరికీ అవకాశం ఇవ్వాలని, సభ సజావుగా నడవాలని, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలని నేను విశ్వ ప్రయత్నం చేస్తున్నాను. మిమ్మల్ని ఎంత రిక్వెస్ట్ చేసినప్పటికీ మీరు సభను నడవనీయకుండా మీరు ఒప్పుకున్న విషయాల మీద మీరే వెనక్కు వెళుతూ ఇబ్బంది పెడుతున్న సందర్భంలో.....

(అంతరాయం)

I request the Minister for Legislative Affairs to move the Motion to take action against the Members, who are coming in the way of the cameras.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, కమ్యూనికేషన్ అనేది శాసన సభలో జరిగే ప్రతీ విషయంపైనా కెమెరాల ద్వారా, టి.వి.ల ద్వారా ప్రజలకు అందించే మెసేజ్. ప్రజలకు మెసేజ్ అందకుండా వీళ్లు అడ్డుపడుతున్నారు. ఇది quite contrary to the democratic principles of the House. అందుచేత వాళ్లు ప్రదర్శనలు చేస్తున్నప్పుడు కెమెరాలకు, ప్రొసీడింగ్స్‌కు అడ్డుపడటమనేది సంప్రదాయాల రీత్యా వ్యతిరేకం. అందువలన ఎవరైతే ఆ కెమెరా దగ్గర, ఈ కెమెరా దగ్గర ఇద్దరు శాసన సభ్యులు అడ్డుపడ్డారో ఆ ఇద్దరి శాసన సభ్యులను సస్పెండ్ చేయవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

(At this juncture, Sri R. Siva Prasad Reddy, Hon'ble Member, tried to use the mike of the staff)

MR.SPEAKER: Siva Prasad Reddy garu, you are not supposed to use the mike of the staff. Put it there, you cannot use it. You use your mike. చాలా బాధాకరం. అసెంబ్లీలో ఇలాంటి ప్రవర్తనను ఊహించలేదు. దయచేసి ప్రవర్తన సరిచేసుకుంటే బాగుంటుంది.

SRI YANAMALA RAMAKRISHNUDU: Speaker Sir, these two Members who have been obstructing the proceedings of the House by blocking the cameras namely Sri R.Siva prasada Reddy and Sri D.Ramalingeswara Rao Alias Raja. వీళ్లిద్దరినీ రెండు రోజులు సస్పెండ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(Interruptions continued)

Sir, with your permission, I beg to move:

“That under Sub-Rule 2 of Rule 340 of Rules of Procedure and Conduct of Business of Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon’ble Speaker may be suspended from the Service of the House for two days.”

1. Sri R. Siva Prasad Reddy

2. Sri Dadisetti Ramalingeswara Rao (Raja)

MR. SPEAKER: Motion moved. Now, the question is:

“That under Sub-Rule 2 of Rule 340 of Rules of Procedure and Conduct of Business of Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon’ble Speaker may be suspended from the Service of the House for two days.”

1. Sri R. Siva Prasad Reddy

2. Sri Dadisetti Ramalingeswara Rao (Raja)

(Pause)

The motion was adopted and the Members named by the Chair were suspended from the Service of the House for two days.

(సస్పెండ్ కాబడిన సభ్యులు పోడియం వద్ద నిల్చుని ఉన్నారు.)

MR.SPEAKER: I request the suspended Members to kindly leave the House.

(ఈ సందర్భంలో వైసీపీ సభ్యులు పోడియం వద్దకు చేరుకుని "ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, *** రాజ్యం" అని నినాదాలు చేయసాగారు.)

12-30 PM

(అప్పటికే పోడియం ముందు చేరి ఉన్న ప్రతిపక్ష పార్టీ సభ్యులచే కాల్‌మనీపై సభలో చర్చ చేపట్టాలి, తమ పార్టీ నాయకులు మాట్లాడేందుకు అయిదు నిమిషాలు మైకు ఇవ్వాలంటూ, పోడియం ముందు నిలుచొని "దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం" "*** రాజ్యం" అంటూ నినాదాలు చేయసాగారు. ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు.)

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి. ప్లీజ్..

శ్రీ జి.సూర్యారావుః అధ్యక్షా, దుష్ట సంప్రదాయాన్ని ప్రతిపక్ష నాయకులు పాటిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి సమంజసం కాదు, మంచిపద్ధతి కాదు. భారతరత్న డా.బిఆర్.అంబేడ్కర్ గారి 125వ జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించుకోవాలని ముఖ్యమంత్రి గారు కోరుకుంటున్నారు. డా.బిఆర్.అంబేడ్కర్ గారి స్ఫూర్తితో, భక్తితో అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యయుతంగా అంబేడ్కర్ గారి జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవాలి అనుకుంటుంటే, డా.బిఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ నిర్మాత. వారు సూచించిన విధి, విధానాలతోనే చట్టచభల నిర్వహణ జరుగుతోంది. ఈరోజు చట్టసభలను నిర్వహించుకుంటున్న విధానాన్ని గౌరవించకుండా, వారి గురించి చర్చించవద్దని, దళిత జాతి ప్రయోజనాలు వద్దని ఈరోజు సైకోగా, అపరిచితుడు తరహాలో సభను ప్రతిపక్ష నాయకులు అడ్డుకుంటున్నారు. వారి తండ్రి గారు కూడా శాసనసభ్యునిగా పనిచేశారు. జగన్మోహన్‌రెడ్డి గారికి ఇది పద్ధతి కాదు. ఈ విధానానికి అడ్డుకట్టవేయాలి. శాసనసభా వ్యవహారాల సలహాసమావేశంలో సభ సజావుగా నడిపించుకునేందుకు సహకరిస్తామని చెప్పారు. ఇక్కడ (ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారిని ఉద్దేశించి) నేను చెప్పినట్లుగానే సభ నడవాలని మిమ్మల్ని స్టాల్ చేస్తున్నారు. సభను అడ్డుకుంటున్నారు. సభాధ్యక్షుడిని విమర్శిస్తున్నారు. మేము ప్రజాస్వామ్య వాదులం, వారి లాగా మేము మాట్లాడం. కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా మనం ప్రజాస్వామ్య జీవితంలో ఉన్నాం. మాకు ఈ ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంది. ప్రపంచ దేశాల్లోనే భారతదేశం జేజేలు పలికించుకుంటుందంటే, దానికి కారణం డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు నిర్మించిన ఈ రాజ్యాంగమే. అటువంటి వారి గురించి మాట్లాడుకుందామంటే...

*** Expunged as ordered by the Chair

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది, నినాదాలు కొనసాగింపు)

MR.SPEAKER: The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(Then the House adjourned at 12.33 p.m. to meet again at 9.00 a.m. on Friday, the 18th December, 2015.)